డాక్టర్ ధూళిపాళ మహాదేవమణికి ఉషశ్రీ పురస్కారం


డాక్టర్ ధూళిపాళ మహాదేవమణిని సన్మానిస్తున్న ఉషశ్రీ కుటుంబ సభ్యులు

పంజాగుట్ట, మార్చి 16(ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతికి సంబంధించిన ఎన్నో విషయాలను జన బాహుళ్యానికి అందించిన గొప్ప వ్యక్తి ఉషశ్రీ అని, ఆయన గురించి చెప్పడం చాలా కష్టమని వక్తలు అన్నారు. పురాణపండ సూర్యప్రకాష్ దీక్షితులు(ఉషశ్రీ) కుటుంబ సభ్యులు 13 సంవత్సరాలుగా వివిధ రంగాల్లో సేవలు చేసిన వారికి ఉషశ్రీ సంస్కృతి పురస్కారాలను అందజేస్తున్నారు. ఉషశ్రీ మిషన్ - వ్యాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవధాన ప్రాచార్య, పద్య కళా తపస్వి డాక్టర్ ధూళిపాళ మహాదేవమణిని ఉషశ్రీ సంస్కృతి పురస్కారంతో ఉషశ్రీ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. భారతీయ సంస్కృతికి సంబంధించిన ఎన్నో విషయాలను జన బాహుళ్యానికి అందించిన గొప్ప వ్యక్తి ఉషశ్రీ అని ప్రవచనకర్త అనంతలక్ష్మి అన్నారు. సనాతన ధర్మం, భారతీయ సంప్రదాయంలో అన్నింటి కన్నా ప్రధానమైంది కుటుంబ సంస్కృతి అన్నారు. అవధానం అంటే ఏమిటో మాకు నేర్పించిన, అవధానానికి ఆదిగురువు మహాదేవమణి అని ఆయన శిష్యురాలు అవధాని ఉదయచంద్రిక అన్నారు. ఆడుతూ పాడుతూ పద్యం ఎలా రాయాలో నేర్పించారని, అవధాన శిష్య పరంపరను ఆయన కొనసాగిస్తున్నారన్నారు. శిలలుగా ఉన్న తమను శిలలుగా మార్చారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉషశ్రీ యూట్యూబ్ చానల్‌ను ప్రారంభించారు. ఉషశ్రీ పెద్దల్లుడు డాక్టర్ ఎ.ఎస్.రామశాస్త్రి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మూడో అల్లుడు కేవీఎస్ సుబ్రమణ్యం, ఉషశ్రీ కూతుళ్ళు డాక్టర్ గాయత్రీ దేవి, పద్మావతి, వైజయంతి, మనమడు సూర్య, మనమరాలు శ్రీవిద్య, ఇతర కుటుంబ సభ్యులు, కల్నల్ కమలాకర్, పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఉమాశాస్త్రి, ఉపాధ్యాయులు

'అపరిచిత గద్య కరదీపిక' ఆవిష్కరణ

భెల్‌కాలనీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి అపరిచిత గద్య కరదీపిక పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని భారతీయ విద్యా భవన్స్ ప్రిన్సిపాల్ ఉమాశాస్త్రి పేర్కొన్నారు. పాఠశాల తెలుగు విభాగాధిపతి, సాహితీవేత్త సముద్రాల వేణువర్ధన్ రచించిన 'అపరిచిత గద్య కరదీపిక' పుస్తకాన్ని ఉపాధ్యాయులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీబీఎస్‌ఈ, స్టేట్ సిలబస్ బోధించే ఉపాధ్యాయులకు ఈ పుస్తకం ప్రయోజనం ఇస్తుందన్నారు. పుస్తక రచనపై దీర్ఘకాలంగా అధ్యయనం చేసి, రూపొందించిన ఈ పుస్తకంలో అద్భుతమైన నైతిక, విజ్ఞాన అంశాలతో పాటు ఎందరో మహనీయులు జీవిత విశేషాలు ఉడడంపై సంతోషం వ్యక్తం చేశారు. 8వ తరగతి నుంచి పోటీపరీక్షల వరకు ప్రశ్నపత్రాల్లో ఇవ్వదగిన అపరిచిత గద్యాలు ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. పుస్తక రచయిన సముద్రాల వేణువర్ధన్ మాట్లాడుతూ తెలుగు బోధించే ఉపాధ్యాయులకే కాకుండా ఇతర సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉపయోగపడుతుందని, పుస్తకంలో అనేక కొత్త విషయాలు తెలుసుకుంటారన్నారు.


సమావేశంలో పాల్గొన్న అతిథులు

సహకార రంగ అభివృద్ధికి దోహదపడాలి

రవీంద్రభారతి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సహకార రంగం అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు దోహదపడాలని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో 1979 ప్రత్యక్ష నియామక విశ్రాంత జూనియర్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనిల్‌కుమార్, బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మామిడి హరికృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన విశ్రాంత ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రస్తుత ఉద్యోగులను పలు సూచనలు చేశారు.

అలరించిన కూచిపూడి నాట్యం


నాట్యం చేస్తున్న నర్తకి మహతి

రవీంద్రభారతి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): లయబద్ధమైన నాట్యాంశాలకు వైవిధ్యభరితంగా నర్తించిన యువ నర్తకి మహతి ప్రేక్షకుల్ని సమ్మోహనపరిచింది. శనివారం రవీంద్రభారతిలో అక్షధ డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య గురువు నిహంతిరెడ్డి శిష్యురాలైన మహితి సూరి కూచిపూడి నాట్య రంగప్రవేశం చేసింది. ప్రదర్శనకు నటువాంగం గురువు నిహంతిరెడ్డి చేయగా గానం స్వేతాప్రసాద్, మృదంగం వి.శ్రీధరాచారి, ఫ్లూట్ ఉమావెంకటేశ్వర్లు, వయోలిన్ సాయికుమార్, తబల డా.ఆర్.శ్రీకాంత్ వాద్య సహకారం అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఏఎస్ ఎం.గిరిజా శంకర్, విశిష్ట అతిథులుగా అరుణ బిక్షు, డా.రమేష్‌రెడ్డి, వి.అన్నారావు, తదితరులు హాజరై నర్తకి మహతిని సత్కరించి అభినందించారు.

అమ్మ జీవితమే ఆదర్శం: జస్టిస్ రామలింగేశ్వరరావు

రవీంద్రభారతి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరి జీవితంలో వారి అమ్మ జీవితమే ఆదర్శంగా నిలుస్తుందని జస్టిస్ రామలింగేశ్వర రావు అన్నారు. శనివారం ఆబిడ్స్‌లోని పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భవన్‌లో సిద్ధేంద్ర ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో మాతృదేవోభవ శీర్షికన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ మాతృదేవోభవ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అమ్మను ప్రేమించినంతగా ఈ లోకంలో ఎవరిని ప్రేమించలేమని అన్నారు. ప్రతి బిడ్డకు వాళ్ల అమ్మే తొలి హీరో అవుతుందని అన్నారు. అమ్మనాన్నలను బాగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణకు చట్టం తీసుకురావాల్సిన రోజులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత్రి దేవసేన, డా.వేణుగోపాల్, లామ్ జయ్‌బాబు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు జరిగిన కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది.

కవిత అరెస్ట్.. రాజకీయ కుట్ర


కేబీఆర్ పార్కు వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు కవితారెడ్డి, వెంకటేష్


బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన బేగంపేట పోలీసులు

బంజారాహిల్స్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కవిత అరెస్టు వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్ ఆరోపించారు. కవిత అరెస్టును నిరసిస్తూ బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు వద్ద బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడు తూ సుప్రీం కోర్టులో విచారణ జరుగుతునప్పటికీ ఈడీ అధికారులు కవితను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ, కాంగ్రెస్ కలిసి ఈ అరెస్టుపై నాటకమాడుతున్నారని ఆరోపించారు. ఈ కేసులో న్యాయపోరాటం చేసి కవితను విడిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చే శారు. కార్యక్రమంలో టీఎస్ఐఐసీ మాజీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

● **బేగంపేట:** ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సనత్‌నగర్ నియోజకవర్గంలోని బేగంపేట, రాంగోపాల్‌పేట, అమీర్‌పేటకు చెందిన బీఆర్ఎస్ నేతలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీహరి, నరేష్, ఆరిఫ్, సత్యనారాయణ, మల్లేష్, సతీష్‌ను ముందస్తు ఆరెస్టు చేసి బేగంపేట, రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

● **అమీర్‌పేట:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ అమీర్‌పేట డివిజన్‌లోని సత్యం థియేటర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, కూతురు నర్సింహ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుమిత్‌సింగ్, శ్రీనివాస్ గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


బోరబండ బస్టాప్‌లో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే గోపీనాథ్

ఈడీ వస్తే మోదీ వచ్చినట్టే : గోపీనాథ్

బోరబండ: తెలంగాణకు ఈడీ వస్తే.. మోదీ వచ్చినట్టేనని, ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఉద్దేశించి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎద్దేవా చేశారు. శనివారం బోరబండ బస్టాప్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ ఎమ్మెల్యే నల్ల కండువతో నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్యరావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు కృష్ణమోహన్, విజయ్‌కుమార్, సంజీవ్, సంతోష్, ప్రదీప్, దేవమణి, బాబురావు, దర్మా, బాలనాయక్ పాల్గొన్నారు.

టీ కొట్టు యజమాని హత్య.. నిందితుడికి రిమాండ్

రాంనగర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్‌లో టీ కొట్టు యజమానిని కత్తితో పొడిచి హత్య చేసిన నిందితుడిని ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ముషీరాబాద్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్ ఈ ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భోలక్‌పూర్‌లో టీ కొట్టు నిర్వహిస్తున్న మహ్మద్‌గౌస్ (45) హత్యచేసిన ఫాయజ్ అహ్మద్ (42)లు ఇద్దరు ఒకే ఇంట్లో అద్దెకు ఉండేవారని, ఇద్దరి మధ్య రెండున్నర సంవత్సరాలుగా విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో ఇద్దరి మధ్య పలు మార్లు స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకున్నారు. 12వ తేదీన ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మహ్మద్‌గౌస్ ఫాయజ్ అహ్మద్‌ను నీ అంతూ చూస్తానని బెదిరించాడని తెలిపారు. దీంతో ఫా యజ్ అహ్మద్ మహ్మద్‌గౌస్ నుంచి ప్రాణహానీ ఉందని దీంతో అతన్నే చంపివేయాలని నిర్ణయించుకుని ఈ నెల 12న మధ్యాహ్నం కత్తితో పొడిచి హత్య చేశాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫాయజ్ అహ్మద్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

కార్పొరేషన్ల ఏర్పాటును స్వాగతిస్తున్నాం


మాట్లాడుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

పంజాగుట్ట, మార్చి 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వివిధ కులాల పేరుతో కార్పొరేషన్లను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. గత ప్రభుత్వం మాల సామాజిక వర్గాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. శనివారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్-1లోని మాల మహానాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాల కోసం ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్ల వల్ల బీసీ, ఎస్సీలు అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్లకు సరైన నిధులు కేటాయించి, అన్ని కులాల సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు గోపోజు రమేష్, బూర్గుల వెంకటేశ్వర్లు, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, నాయకులు కళ్యాణ్, ఎల్లస్వామి, కమల్‌కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జీవో 26ను చిత్తశుద్ధితో అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ మురళీమనోహర్

పంజాగుట్ట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కులగణనపై జారీ చేసిన జీవో 26ను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, కులగణనపై నిపుణులతో కూడిన సలహా మండలి ఏర్పాటు చేయాలని ప్రజా తెలంగాణ, పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ సంస్థలు డిమాండ్ చేశాయి. కుల గణాంకాల ద్వారానే సామాజిక న్యాయ విధాన రూపకల్పన సాధ్యమని, ప్రభుత్వం జారీ చేసిన జీవో 26ను స్వాగతిస్తున్నామని ఆయా సంఘాల నాయకులు అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు ప్రొఫెసర్లు కె.మురళి మనోహర్, ఎస్.సింహాద్రి, ఐ.తిరుమలి, పి.నరేంద్ర బాబు,పీఎల్ విశ్వేశ్వరరావు, ఇంజనీర్ దేవల్ల సమ్మయ్య, డాక్టర్ పృథ్వీరాజ్, తదితరులు మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ జోడో యాత్రలో కుల గణన దేశ రుగ్మతలకు ఒక ఎక్స్‌రేగా పని చేస్తుందని చెప్పడాన్ని, రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు కట్టుబడి జీవో జారీ చేయడాన్ని అభినందిస్తున్నామన్నారు. జీవో 26లో పేర్కొన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విధి, విధానాలు రూపొందించి, వాటి అమలుకై పూర్తి స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేసి, బీహార్‌లో చేసినట్టుగా కుల గణన పూర్తి చేయాలన్నారు. కాలపరిమితి కూడా పెట్టాలన్నారు. బీసీ కమిషన్ సహాయాన్ని తీసుకుని, నిపుణులతో సలహా మండలిని ఏర్పాటు చేసి సమర్థవంతంగా కుల గణన చేపట్టాలన్నారు. సేకరణ పూర్తి అయిన తర్వాత ప్రతి అంశాన్ని విశ్లేషించి, క్రోడీకరించి ప్రభుత్వ వెబ్ సైట్ లలో పెట్టి అందరికీ అందుబాటులోకి తేవాలన్నారు. జీవో రావడానికి ఎంతోమంది కృషి చేశారని, చాలా మంది సహకరించారన్నారు.దేశ వ్యాప్తంగా కులగణనన చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రామగిరి ప్రకాష్, డాక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

నిమ్స్‌లో జాతీయ స్థాయి కార్డియో బూట్ క్యాంప్


బూట్ క్యాంపులో డాక్టర్ బీరప్ప తదితరులు

సనత్‌నగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా కార్డియో విభాగంలో ఎంఎస్, ఎంసీహెచ్ గ్రాడ్యుయేట్లకు నూతన అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు నిమ్స్ ఆస్పత్రిలో జాతీయ స్థాయిలో బూట్ క్యాంప్‌ను నిర్వహించారు. నిమ్స్ సీటీవీఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బూట్ క్యాంప్‌ను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో నూతన పోకడలను ఎప్పటికప్పు డు గమనించి అప్‌డేట్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ లిజా రాజశేఖర్, సీటీవీఎస్ హెచ్ఓడీ డాక్టర్ అమరేష్ రావుతోపాటు 60మంది ఎంసీహెచ్, 30మంది ఎంఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

పంజాగుట్ట పీఎస్‌లో ఇద్దరు ఎస్ఐల బదిలీ

పంజాగుట్ట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదైనా సంఘటన చోటు చేసుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అలాంటి ఈ పీఎస్‌లో పోస్టింగ్ పొందాలంటే ప్రజాప్రతినిధుల లేఖ, ఉన్నతాధికారుల ఆశీస్సులు తప్పనిసరి. అలాంటి పంజాగుట్ట పీఎస్‌లో ప్రస్తుతం పోస్టింగ్ అంటే అధికారులు భయపడుతున్నారు. గత జనవరి 31న ఒకేసారి ఆరుగురు ఎస్ఐలతో పాటు 85 మంది సిబ్బందిని బదిలీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరు ఎస్ఐలు ఎస్.ఉపేందర్ బాబు, జె. మహేష్ సిక్‌లో వెళ్లారు. సీసీఎస్, ఐటీ సెల్‌లలో పనిచేస్తున్న ఏ. రాధిక, బి.నిఖితను పంజాగుట్ట పీఎస్‌కు బదిలీ చేస్తూ నగర సీపీ శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పీఎస్‌లో అందరూ కొత్త సిబ్బందే ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్


శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

బంజారాహిల్స్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కలకంద శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య శనివారం శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేశారు.

బీజేవైఎం జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడిగా నరేష్


నరేష్‌కు నియామకపత్రం అందజేస్తున్న వెంకటస్వామి, శ్రీనివాస్

బంజారాహిల్స్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): బీజేవైఎం జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడిగా మక్కల నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్ శనివారం నరేష్‌కు నియామక పత్రం అందజేశారు. బీజేపీ నాయకులు కొత్త నీరజ, వల్లపు శంకర్, గణేష్‌యాదవ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

'నరేంద్రమోదీని మరోసారి ప్రధానిని చేయాలి'

గచ్చిబౌలి, మార్చి 16(ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓట్లు వేసి మరోసారి నరేంద్రమోదీని ప్రధానిని చేయాలని చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం కొండాపూర్ మైహోం భూజలో స్థానికులతో ఆత్మీయ సమావేశం శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గడిచిన పదేళ్లలో దేశం ఎంతో ముందుకెళ్లిందని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు, అవినీతికి తావులేకుండా ప్రజలంతా సుఖశాంతులతో ఉన్నారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ సభ్యులు నర్సింహరాజు, పవన్, అరవింద్ పాల్గొన్నారు.


సందడి చేస్తున్న పూర్వ విద్యార్థులు

విల్లా మేరీలో మిషన్ మింగిల్!

● ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హైదరాబాద్ సిటీ, మార్చి 16(ఆంధ్రజ్యోతి): సోమాజిగూడలోని విల్లా మేరీ క్యాంపస్‌లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం 'ప్రాటర్నైజ్' మిషన్ మింగిల్ నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలతో విల్లామేరీ విద్యార్థినులు సందడి చేశారు. విల్లామేరీ అల్యుమ్ని అసోసియేషన్ (మిలన్) నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలను కళాశాల ఫౌండర్ డాక్టర్ ఫిలోమెనా ప్రారంభించారు. ఆ నాటి కాలేజీ రోజులను గుర్తు చేసుకుంటూ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన వీడియోను ప్రదర్శించారు. అనంతరం నృత్యాలతో సందడి చేశారు.



నిబంధనలకు విరుద్ధంగా..

అమీర్‌పేట నుంచి బంజారాహిల్స్ వైపు వెళ్లే వాహనాలకు పంజాగుట్ట చౌరస్తాలో కుడివైపు వెళ్లడం నిషేధం. కానీ శనివారం నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్న ట్రాఫిక్ క్రేన్‌వాహనం.

- పంజాగుట్ట, మార్చి 16(ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు

● ఒకరిపై కేసు

బంజారాహిల్స్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తిపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 5లో 344 గజాల ప్రభుత్వ స్థలం ఉంది. మహ్మద్ మిదాత్ మిర్జా అనే వ్యక్తి స్థలం తన దేనని భవన నిర్మాణానికి అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. ఇందుకు గాను ప్రభుత్వ స్థలానికి యూఎల్‌సీ చెల్లించి తాను రెగ్యులరైజ్ చేసుకున్నట్టు నకిలీ పత్రాలు సృష్టించాడు. రెండు రోజులుగా స్థలంలో ఉన్నరాళ్లను పగుల గొట్టిస్తున్నాడు. సమాచారం అందుకున్న షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి పనులు ఆపించారు. ప్రభుత్వ అధికారులకు నకిలీ పత్రాలు సమర్పించి విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న మిదాత్ మిర్జాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

ఖైరతాబాద్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): ఓ యువతి అదృశ్యమైంది. ఖైరతాబాద్ ప్రేంనగర్‌కు చెందిన శ్రావణి(23) భర్త, కూతురు కలిసి ఉంటున్నారు. గురువారం భర్త విధులకు వెళ్లి రాత్రి ఇంటికి రాగా కూతురు మాత్రమే కనిపించింది. భార్య శ్రావణి కనిపించకపోవడంతో తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. భర్త ఖైరతాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మారుతీనగర్‌లో యువతి...

ఖైరతాబాద్ మారుతీనగర్‌కు చెందిన శివలీల(20) ఓ బేకరీలో పని చేస్తోంది. ఆమె డ్యూటీలో భాగంగా ఈనెల 14న మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేసి వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో శివలీల తండ్రి బేకరీ యజమానులను, తెలిసినవారిని సంప్రదించినా లాభం లేకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ శ్రీరాములు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న పాత నేరస్థుడి అరెస్ట్

జీడిమెట్ల, మార్చి 16(ఆంధ్రజ్యోతి): చెడు వ్యసనాలకు బానిసైన పాతనేరస్థుడు గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతడి నుంచి 5కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మార్కండేయనగర్‌లో నివాసముంటున్న బానోత్‌సాయికుమార్(24) పాత నేరస్తుడు. ఇళ్లల్లో దొంగతనాలు చేస్తూ పలుమార్లు పట్టుబడ్డాడు. వైజాగ్‌లోని సీలేరు నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నాడు. ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి, గంజాయిని స్వాధీనం చేసుకొని సాయికుమార్‌ను రిమాండ్‌కు తరలించారు.

'టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల్లో మాజీ సైనికులకు న్యాయం చేయాలి'

కవాడిగూడ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల్లో మాజీ సైనికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మాజీ సైనికులు సురేందర్‌రెడ్డి, రవికుమార్, సీహెచ్ సురేష్‌కుమార్, ఆర్ మల్లారెడ్డి, ఆంజనేయులు, నరేందర్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 55 బాధితులతో ప్రభుత్వం చర్చలు జరిపాలని డిమాండ్ చే శారు. శనివారం తెలంగాణ మాజీ సైనికులు ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల్లో మాజీ సైనికులకు సరైన న్యాయం చేయాలంటూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యోగాల్లో అవకాశం కల్పించకుండా అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్సీ గ్రూప్ సి, డి రెండు శాతం పోస్టులతో ఎస్సీ ఎస్టీ పిహెచ్‌సీలతో సమానంగా మాజీ సైనికులకు 30 శాతం క్వాలిఫై మార్కులు ఉండేవని, పోలీసు నియామకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని ఉద్యోగాలలో ఎస్సీ ఎస్టీ పీహెచ్‌సీలతో సమానంగా 30 శాతం మార్కులకే ఉద్యోగ అర్హత ఉండేది కాని నీళ్లు, నిధులు, నియామకాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2002 సంవత్సరంలో జీవో నెంబర్ 55 ద్వారా ఓసీ, ఈడబ్ల్యుసి, స్పోర్ట్స్‌మెన్‌తోపాటు మాజీ సైనికులకు 30 శాతం ఉన్న మార్కులను 40 శాతానికి పెంచి మాజీ సైనికుల ఉద్యోగాలకు అర్హత పొందకుండా అన్యాయం చేసిందని మండిపడ్డారు.

క్వాలిఫై మార్కులను 40 శాతం నుంచి 30 శాతానికి తగ్గించాలని కోరుతూ డైరెక్టర్ రీజనల్ సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, హైకోర్టును ఆశ్రయిస్తే మాజీ సైనికుల ఉద్యోగాల విషయంపై టీఎస్‌పీఎస్సీ తగిన నిర్ణయం తీసుకోని ఫలితాలు విడుదల చేయాలని తీర్పుచెప్పినా ఇప్పటికీ ఆ తీర్పు అమలు కాలేదన్నారు. ఈ అన్యాయం గ్రూప్ ఉద్యోగాల్లో మాత్రమే కాకుండా గ్రూప్ 3 పోస్టులలో కూడ ఇదే రకమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మాజీ సైనికులు సంజీవ్‌కమార్, వేణుగోపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లతో పెండింగ్ కేసుల పరిష్కారం

● మల్కాజిగిరి కోర్టులో జాతీయ లోక్ అదాలత్
● 22బెంచ్‌లలో 1922 కేసులు పరిష్కారం
● బాధితులకు రూ.71.98లక్షల నష్ట పరిహారం


బాధితులకు నష్టపరిహారం అందజేస్తున్న జిల్లా న్యాయాధికారి మధుసూదన్ రావు

కుషాయిగూడ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : లోక్ అదాలత్‌లతో పెండింగ్‌లో ఉన్న వేలాది కేసుల పరిష్కారంతో పాటు కక్షిదారులకు సత్వర న్యాయం కల్పించినట్లవుతుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయాధికారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బీ.ఆర్.మధుసూదన్‌రావు పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ పిలుపు మేరకు శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రాజీ కుదుర్చుకునేందుకు వీలయ్యే క్రిమినల్ కేసులు, మోటారు ప్రమాద కేసులు, గృహ హింస కేసులు, చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్.రఘునాథ్ రెడ్డి, డి.కిరణ్ కుమార్ తదితరులతో పాటు మల్కాజిగిరి డీసీపీ పద్మజారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బీఎస్ఎన్ఎల్, వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. కాగా, జిల్లా వ్యాప్తంగా మొత్తం 21 బెంచ్‌లను ఏర్పాటు చేసి 1922 క్రిమినల్ కేసులను పరిష్కరించి నష్ట పరిహారం కింద బాధితులకు రూ.71.98లక్షల నష్ట పరిహారం చెల్లించేలా ఆదేశించినట్లు కోర్టు అధికారులు తెలిపారు



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364

పంజాగుట్ట పీఎస్‌లో ఇద్దరు ఎస్ఐల బదిలీ

పంజాగుట్ట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదైనా సంఘటన చోటు చేసుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అలాంటి ఈ పీఎస్‌లో పోస్టింగ్ పొందాలంటే ప్రజాప్రతినిధుల లేఖ, ఉన్నతాధికారుల ఆశీస్సులు తప్పనిసరి. అలాంటి పంజాగుట్ట పీఎస్‌లో ప్రస్తుతం పోస్టింగ్ అంటే అధికారులు భయపడుతున్నారు. గత జనవరి 31న ఒకేసారి ఆరుగురు ఎస్ఐలతో పాటు 85 మంది సిబ్బందిని బదిలీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరు ఎస్ఐలు ఎస్.ఉపేందర్ బాబు, జె. మహేష్ సిక్‌లో వెళ్లారు. సీసీఎస్, ఐటీ సెల్‌లలో పనిచేస్తున్న ఏ. రాధిక, బి.నిఖితను పంజాగుట్ట పీఎస్‌కు బదిలీ చేస్తూ నగర సీపీ శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పీఎస్‌లో అందరూ కొత్త సిబ్బందే ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అద్దె బకాయిలు విడుదల చేయాలి

● రెంటెడ్ బిల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్

బర్కత్‌పుర, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): జంటనగరాలలో 116 ప్రభుత్వ పాఠశాలలు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో నడుస్తున్నాయని రెంటెడ్ బిల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ భవనాల అద్దె బకాయిలను మూడేళ్లుగా గత ప్రభుత్వం విడుదల చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెంటెడ్ బిల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అతీఖ్, కార్యదర్శి జహంగీర్ అలీలు మాట్లాడారు. మూడేళ్లుగా అద్దె బకాయిలు నాలుగు కోట్ల రూపాయలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అద్దె బకాయిలు విడుదల చేయకపోతే తాము ప్రాపర్టీ ట్యాక్స్ విద్యుత్ బిల్లులను ఎలా చెల్లిస్తామని వారన్నారు. సమావేశంలో అసోసియేషన్ నేతలు హఫీజ్‌ఖాన్, మహ్మద్ వహీదుద్దీన్, మహ్మద్ అమీర్, మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

కవాడిగూడ, మార్చి 16(ఆంధ్రజ్యోతి): లడాక్, హిమాలయాల ప్రదేశాల్లో 370 ఆర్టికల్ రద్దయిన తరువాత అక్కడి ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా మైనింగ్‌లకు అనుమతులు ఇస్తూ పర్యావరణ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్నారని టీమ్ ఫర్ది నీడి, ధ్రువాన్ష్ సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ శనివారం ఇందిరాపార్కు వద్ద ఆయా సంస్థల ప్రతినిధులు దీక్ష చేపట్టారు. సంస్థ ప్రతినిధులు వినయ్‌వంగాల, మధులత, శ్రీనివాస్, రాకేష్, కృష్ణవంశీ, తేజ మాట్లాడుతూ లడాక్, అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం వంటి గిరిజన జనాభా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీలను నేరవేర్చాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి లడాక్, హిమాలయ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మధురంగా అన్నమయ్య గీతాలాపన



చిక్కడపల్లి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లికి చెందిన ప్రముఖ గాయని మాళవిక ఆనంద్ నిర్వహించిన అన్నమయ్య గీతాలాపన మధురంగా సాగింది. జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న స్వామివారి బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన అన్నమయ్య కీర్తనల గానగోష్ఠి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

రవికుమార్‌కు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం



రవికుమార్

అంబర్‌పేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ రంగంలో విశేష సేవలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి చేగోని రవికుమార్‌కు తెలుగు యూనివర్సిటీ 2022 కీర్తి పురస్కారం లభించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతియేటా విశేషమైన కృషి చేసిన ప్రముఖులకు కీర్తి పురస్కారం ప్రదానం చేస్తుంది. చేగోని రవికుమార్ రెండు దశాబ్దాలుగా గ్రంథాలయ రంగంలో పరిశోధన, అభివృద్ధి తదితర అంశాలలో విశేషమైన కృషి చేస్తున్నారు. రవికుమార్‌ను కీర్తి పురస్కారానిక ఎంపిక చేయడం పై పలువురు గ్రంథ పాలకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 21న నాంపల్లి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో పురస్కార ప్రదానం ఉంటుందని యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

ఖైరతాబాద్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): ఓ యువతి అదృశ్యమైంది. ఖైరతాబాద్ ప్రేంనగర్‌కు చెందిన శ్రావణి(23) భర్త, కూతురు కలిసి ఉంటున్నారు. గురువారం భర్త విధులకు వెళ్లి రాత్రి ఇంటికి రాగా కూతు రు మాత్రమే కనిపించింది. భార్య శ్రావణి కనిపించకపోవడంతో తెలిసి న ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. భర్త ఖైరతాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మారుతీనగర్‌లో యువతి..

ఖైరతాబాద్ మారుతీనగర్‌కు చెందిన శివలీల(20) ఓ బేకరీలో పనిచేస్తోంది. ఆమె డ్యూటీలో భాగంగా ఈనెల 14న మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేసి వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో శివలీల తండ్రి బేకరీ యజమానులను, తెలిసినవారిని సంప్రదించినా లాభం లేకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ శ్రీరాములు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని హాస్టల్ నిర్వాహకుడి మృతి

రాయదుర్గం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలో హాస్టల్ నిర్వాహకులు తన హాస్టల్ గదిలో శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు. ఎర్రంశెట్టి పాలెం పి.గన్నవరం మండలం, అంబేడ్కర్‌కోనసీమ జిల్లాకు చెందిన ఎం.దుర్గాప్రసాద్(29) గచ్చిబౌలిలో 11 నెలలుగా సిరిదుర్గామెన్స్ హాస్టల్‌ను నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా ఇంటి యజమానితో అద్దె విషయంలో గొడవలు జరుగుతున్నాయని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈక్రమంలో దుర్గాప్రసాద్ ఉరివేసుకుని ఆత్యహత్య చేసుకోవడంపై అతని భావ శ్రీనివాస్ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదైంది.

గంజాయి పట్టివేత

అబ్దుల్లాపూర్‌మెట్ : హైదరాబాద్ నగర శివారు పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద భారీగా గంజాయిని పట్టుకున్నట్లు సమాచారం. నార్కోటిక్స్, రాచకొండ పోలీసులు సంయుక్తంగా రాజమండ్రి నుం చి ఐచర్ వాహనంలో తరలిస్తున్న సుమారు 500-600 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నార్కొటిక్స్ పోలీసులు గంజాయిని తరలిస్తున్న డీసీఎంను పట్టుకున్నారు. డీసీఎంతో పాటు గంజాయి సంచులను, డీసీ ఎం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. అయితే గంజాయిని ఎక్కడి నుంచి తీసుకొస్తున్నా రు, ఎక్కడికి తరలిస్తున్నారు అనే విషయాలు తెలియాల్సి ఉంది.

గంజాయి విక్రయిస్తున్న పాత నేరస్తుడి అరెస్ట్



సాయికుమార్

జీడిమెట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): చెడు వ్యసనాలకు బానిసైన ఓ పాతనేరస్తుడు గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతడి నుంచి 5 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మార్కండేయనగర్‌లో నివాసముంటున్న బానోత్‌సాయికుమార్(24) పాత నేరస్తుడు. డబ్బు కోసం ఇళ్లల్లో దొంగతనాలు చేస్తూ పలుమార్లు పట్టుబడ్డాడు. డబ్బు కోసం వైజాగ్‌లోని సీలేరు నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నాడు. ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకునారురు. సాయికుమార్‌ను జీడిమెట్ల పోలీసులకు అప్పగించడంతో రిమాండ్‌కు తరలించారు.

టీ కొట్టు యజమాని హత్య.. నిందితుడికి రిమాండ్

రాంనగర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్‌లో టీ కొట్టు యజమానిని కత్తితో పొడిచి హత్య చేసిన నిందితుడిని ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ముషీరాబాద్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్ ఈ ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భోలక్‌పూర్‌లో టీ కొట్టు నిర్వహిస్తున్న మహ్మద్‌గౌస్ (45) హత్యచేసిన ఫాయజ్ అహ్మద్ (42)లు ఇద్దరు ఒకే ఇంట్లో అద్దెకు ఉండేవారని, ఇద్దరి మధ్య రెండున్నర సంవత్సరాలుగా విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో ఇద్దరి మధ్య పలుమార్లు స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకున్నారు. 12వ తేదీన ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మహ్మద్‌గౌస్ ఫాయజ్ అహ్మద్‌ను నీ అంతూ చూస్తానని బెదిరించాడని తెలిపారు. దీంతో ఫా యజ్ అహ్మద్ మహ్మద్‌గౌస్ నుంచి ప్రాణహానీ ఉందని దీంతో అతన్నే చంపివేయాలని నిర్ణయించుకుని ఈ నెల 12న మధ్యాహ్నం కత్తితో పొడిచి హత్య చేశాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫాయజ్ అహ్మద్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ నిరసనలు



కార్ఖానాలో నిరసన తెలుపుతున్న నివేదిత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



జూబ్లీ బస్‌స్టేషన్ ఎదురుగా క్రిశాంక్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న శ్రేణులు



సీతాఫల్‌మండి చౌరస్తాలో ధర్నా చేస్తున్న కార్పొరేటర్ హేమ, బీఆర్ఎస్ నాయకులు

సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ బృందం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అక్రమమంటూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాలలో ఆందోళనలు చేపట్టారు.



అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



వారాసిగూడ చౌరస్తాలో ధర్నా చేస్తున్న కార్పొరేటర్ శైలజ తదితరులు



బోయినపల్లి డైమండ్ పాయింట్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న గజ్జెల నాగేష్ తదితరులు



లాలాపేట్ చౌరస్తాలో రాస్తారోక్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు సునిల్ ముదిరాజ్, నాగేశ్వర్ గౌడ్, మల్లికార్జున్, నాగరాజు, రాజేష్ తదితరులు



తార్నాక చౌరస్తాలో రాస్తారోక్ చేస్తున్న తార్నాక డివిజన్ మాజీ కార్పొరేటర్ సరస్వతి, బీఆర్ఎస్ శ్రేణులు

లోక్ అదాలత్‌లతో పెండింగ్ కేసుల పరిష్కారం

● మల్కాజిగిరి కోర్టులో జాతీయ లోక్ అదాలత్

● 22 బెంచ్‌లలో 1922 కేసులు పరిష్కారం

● బాధితులకు రూ.71.98 లక్షల నష్ట పరిహారం



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.మధుసూదన్‌రావు

కుషాయిగూడ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : లోక్ అదాలత్‌లతో పెండింగ్‌లో ఉన్న వేలాది కేసుల పరిష్కారంతో పాటు కక్షిదారులకు సత్వర న్యాయం కల్పించినట్లవుతుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయాధికారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.ఆర్.మధుసూదన్ రావు పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ పిలుపు మేరకు శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టులో ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. రాజీ కుదుర్చుకునేందుకు వీలయ్యే క్రిమినల్ కేసులు, మోటారు ప్రమాద కేసులు, గృహహింస కేసులు, చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 21 బెంచ్‌లను ఏర్పాటు చేసి 1922 క్రిమినల్ కేసులను పరిష్కరించి నష్ట పరిహారం కింద బాధితులకు రూ.71.98లక్షల నష్ట పరిహారం చెల్లించేలా ఆదేశించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్.రఘునాథ్ రెడ్డి, డి.కిరణ్ కుమార్ తదితరులతో పాటు మల్కాజిగిరి డీసీపీ పద్మజా రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బీఎస్ఎన్ఎల్, వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ సివిల్ కోర్టు కాంప్లెక్స్‌లో..

రెజిమెంటల్ బజార్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సివిల్ కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. 10, 11, 18, 19, 20, 22 కోర్టు హాల్‌లలో లోక్ అదాలత్ జరిగింది.

ఎన్ఐ యాక్ట్, పాస్ యాక్ట్ కేసులు, రాజీకి అమోదయోగ్యమయ్యే అన్ని కేసులు, సివిల్, క్రిమినల్, కోర్టుకు రాని కేసులకు లోక్ అదాలత్‌లో పరిష్కారం చూపారు. ఒకటో ఏసీజే జీవన్‌కుమార్, 12వ ఏసీజే శౌకత్ జాహన్ సిద్దిక్‌లు 50 ఎమ్ఓపి కేసులు పరిష్కరించి రూ. 6,30,89,000 సెటిల్‌మెంట్ చేశారు.

జీవో 26ను చిత్తశుద్ధితో అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ మురళీమనోహర్

పంజాగుట్ట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కులగణనపై జారీ చేసిన జీవో 26ను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, కులగణనపై నిపుణులతో కూడిన సలహా మండలి ఏర్పాటు చేయాలని ప్రజా తెలంగాణ, పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ సంస్థలు డిమాండ్ చేశాయి. కుల గణాంకాల ద్వారానే సామాజిక న్యాయ విధాన రూపకల్పన సాధ్యమని, ప్రభుత్వం జారీ చేసిన జీవో 26ను స్వాగతిస్తున్నామని ఆయా సంఘాల నాయకులు అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు ప్రొఫెసర్లు కె.మురళి మనోహర్, ఎస్.సింహాద్రి, ఐ.తిరుమలి, పి.నరేంద్ర బాబు,పీఎల్ విశ్వేశ్వరరావు, ఇంజనీర్ దేవల్ల సమ్మయ్య, డాక్టర్ పృథ్వీరాజ్, తదితరులు మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ జోడో యాత్రలో కుల గణన దేశ రుగ్మతలకు ఒక ఎక్స్‌రేగా పని చేస్తుందని చెప్పడాన్ని, రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు కట్టుబడి జీవో జారీ చేయడాన్ని అభినందిస్తున్నామన్నారు. జీవో 26లో పేర్కొన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విధి, విధానాలు రూపొందించి, వాటి అమలుకై పూర్తి స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేసి, బీహార్‌లో చేసినట్టుగా కుల గణన పూర్తి చేయాలన్నారు. కాలపరిమితి కూడా పెట్టాలన్నారు. బీసీ కమిషన్ సహాయాన్ని తీసుకుని, నిపుణులతో సలహా మండలిని ఏర్పాటు చేసి సమర్థవంతంగా కుల గణన చేపట్టాలన్నారు. సేకరణ పూర్తి అయిన తర్వాత ప్రతి అంశాన్ని విశ్లేషించి, క్రోడీకరించి ప్రభుత్వ వెబ్‌సైట్ లలో పెట్టి అందరికీ అందుబాటులోకి తేవాలన్నారు. జీవో రావడానికి ఎంతోమంది కృషి చేశారని, చాలా మంది సహకరించారన్నారు. దేశ వ్యాప్తంగా కులగణనన చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రామగిరి ప్రకాష్, డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల్లో మాజీ సైనికులకు న్యాయం చేయాలి

కవాడిగూడ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల్లో మాజీ సైనికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మాజీ సైనికులు సురేందర్‌రెడ్డి, రవికుమార్, సీహెచ్ సురేష్‌కుమార్, ఆర్ మల్లారెడ్డి, అంజనేయులు, నరేందర్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 55 బాధితులతో ప్రభుత్వం చర్చలు జరిపాలని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ మాజీ సైనికులు ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల్లో మాజీ సైనికులకు సరైన న్యాయం చేయాలంటూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యోగాల్లో అవకాశం కల్పించకుండా అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

టీఎస్‌పీఎస్సీ గ్రూప్ సి, డి రెండు శాతం పోస్టులతో ఎస్సీ ఎస్టీ పిహెచ్‌సీలతో సమానంగా మాజీ సైనికులకు 30 శాతం క్వాలిఫై మార్కులు ఉండేవని, పోలీసు నియామకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని ఉద్యోగాలలో ఎస్సీ ఎస్టీ పీహెచ్‌సీలతో సమానంగా 30 శాతం మార్కులకే ఉద్యోగ అర్హత ఉండేది కాని నీళ్లు, నిధులు, నియామకాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2002 సంవత్సరంలో జీవో నెంబర్ 55 ద్వారా ఓసీ, ఈడబ్ల్యుసి, స్పోర్ట్స్‌మెన్‌తో పాటు మాజీ సైనికులకు 30 శాతం ఉన్న మార్కులను 40 శాతానికి పెంచి మాజీ సైనికుల ఉద్యోగాలకు అర్హత పొందకుండా అన్యాయం చేసిందని మండిపడ్డారు.

క్వాలిఫై మార్కులను 40 శాతం నుంచి 30 శాతానికి తగ్గించాలని కోరుతూ డైరెక్టర్ రీజనల్ సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, హైకోర్టును ఆశ్రయిస్తే మాజీ సైనికుల ఉద్యోగాల విషయంపై టీఎస్‌పీఎస్సీ తగిన నిర్ణయం తీసుకొని ఫలితాలు విడుదల చేయాలని తీర్పుచెప్పినా ఇప్పటికీ ఆ తీర్పు ఆమలు కాలేదన్నారు. ఈ అన్యాయం గ్రూప్ ఉద్యోగాల్లో మాత్రమే కాకుండా గ్రూప్ 3 పోస్టులలో కూడ ఇదే రకమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మాజీ సైనికులు సంజీవ్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ జీవితమే ఆదర్శం

రవీంద్రభారతి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరి జీవితంలో వారి అమ్మ జీవితమే ఆదర్శంగా నిలుస్తుందని జస్టిస్ రామలింగేశ్వర రావు అన్నారు. శనివారం ఆబిడ్స్‌లోని పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భవన్‌లో సిద్ధేంద్ర ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో మాతృదేవోభవ శీర్షికన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ రామలింగేశ్వర రావు మాట్లాడుతూ మాతృదేవోభవ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నా రు. అమ్మను ప్రేమించినంతగా ఈ లోకంలో ఎవరిని ప్రేమించలేమని అన్నారు. ప్రతి బిడ్డకు వాళ్ల అమ్మే తొలి హీరో అవుతుందని అన్నారు. అమ్మనాన్నలను బాగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణకు చట్టం తీసుకురావాల్సిన రోజులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత్రి దేవసేన, డా.వేణుగోపాల్, లామ్ జయ్‌బాబు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు జరిగిన కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది.

అలరించిన కూచిపూడి నాట్యం



నాట్యం చేస్తున్న నర్తకి మహతి

రవీంద్రభారతి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): లయబద్ధమైన నాట్యాంశాలకు వైవిధ్య భరితంగా నర్తించిన యువ నర్తకి మహతి ప్రేక్షకుల్ని సమ్మోహనపరిచింది. శనివారం రవీంద్రభారతిలో అక్షద డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య గురువు నిహంతిరెడ్డి శిష్యురాలైన మహితిసూరి కూచిపూడి నాట్య రంగప్రవేశం చేసింది. ప్రదర్శనకు నటువాంగం గురువు నిహంతిరెడ్డి చేయగా గానం స్వేతాప్రసాద్, మృదంగం వి.శ్రీధరాచారి, ఫ్లూట్ ఉమావెంకటేశ్వర్లు, వయొలిన్ సాయికుమార్, తబల డా.ఆర్.శ్రీకాంత్ వాద్య సహకారం అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఏఎస్ ఎం.గిరిజా శంకర్, విశిష్ట అతిథులుగా అరుణ బిక్షు, డా.రమేషరెడ్డి, వి.అన్నారావు, తదితరులు హాజరై నర్తకి మహతిని సత్కరించి అభినందించారు.

కార్పొరేషన్ల ఏర్పాటును స్వాగతిస్తున్నాం

పంజాగుట్ట, మార్చి 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వివిధ కులాల పేరుతో కార్పొరేషన్లను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని మాల మహానా డు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. గత ప్రభుత్వం మాల సామాజిక వర్గాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. శనివారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్-1లోని మాల మహానాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాల కోసం ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్ల వల్ల బీసీ, ఎస్సీలు అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఏర్పా టు చేస్తున్న కార్పొరేషన్లకు సరైన నిధులు కేటాయించి, అన్ని కులాల సమగ్రాభివృద్ధికి తోడ్పడాల ని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు గోపోజు రమేష్, బూర్గుల వెంకటేశ్వర్లు, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందరావు, నాయకులు కళ్యాణ్, స్వామి, కమల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి

లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేవిధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం అల్వాల్ తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఆయన స్థానిక కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డితో కలిసి చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అండగా నిలబడటమే కాకుండా వారికి సంక్షేమ పథకాలను అందేవిధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ. విశ్వనాథ్, రెవిన్యూ సిబ్బందితో పాటు బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి(లడ్డు), జోలీరమేష్, పరిమేశ్, నర్సింగ్‌రావు, మల్లేష్, శోభన్, శ్రీధర్, జావేద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



వాటర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో వాసవి క్లబ్, కేసీజీఫ్ ప్రతినిధులు

మానవ సేవే మాధవ సేవ

మారేడుపల్లి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): వాసవి క్లబ్, కేసీజీఫ్, సికింద్రాబాద్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో శనివారం వేసవికాలంలో పాదచారులకి, వాహనదారులకి దాహార్తి తీర్చడానికి కార్ఖనా ప్రధాన మార్గంలో చల్లటి తాగునీటి క్యాంపు కేంద్రాన్ని ప్రారంభించారు. 'మానవ సేవే మాధవసేవ' అనే నినాదంతో సమాజానికి తమ వంతుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు వివరించారు. వేసవి కాలంలో చల్లని నీటితో పాటు మజ్జిగ అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మంచికంటి ప్రకాష్, టీం ఇన్‌చార్జి రాజేశ్వర్, అధ్యక్షుడు గౌరిశంకర్, జడ్‌సి కాపర్తి పాండురంగం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడ్వకేట్ మంజుషా

అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం

అడ్డగుట్ట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): వడ్డెరబస్తీ అంగన్‌వాడి కేంద్రంలో శనివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యాక్షన్‌ఎయిడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిటీ సివిల్ కోర్టు అడ్వకేట్ మంజుషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళ హక్కులను కాపాడుకోవాలని, కుటుంబ కలహాలు ఎదురైతే సలహాలు, కౌన్సిలింగ్ ఎక్కడ ఇస్తారో తదితర విషయాలను మహిళలకు తెలియజేశారు. అనంతరం 80మంది మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు.



రంజాన్ మాసం సందర్భంగా సికింద్రాబాద్ ఆర్‌పీ రోడ్డులోని మసీదులో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధరంరాజ్ చౌదరి జ్యూస్ పంపిణీ చేశారు. మసీదు కమిటీ అధ్యక్షుడు జె.ఉస్మాన్, అన్వర్, ఇమ్రాన్, అహ్మద్, కిరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

- సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి




నిమ్స్ కార్డియో విభాగంలో నిర్వహించిన బూట్ క్యాంపులో డాక్టర్ బీరప్ప తదితరులు

నిమ్స్‌లో జాతీయ స్థాయి కార్డియో బూట్ క్యాంప్

సనత్‌నగర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా కార్డియో విభాగంలో ఎంఎస్, ఎంసీహెచ్ గ్రాడ్యుయేట్లకు నూతన అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు నిమ్స్ ఆస్పత్రిలో జాతీయ స్థాయిలో బూట్ క్యాంప్‌ను నిర్వహించారు. నిమ్స్ సీటీవీఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బూట్ క్యాంప్‌ను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య రంగంలో నూతన పోకడలను ఎప్పటికప్పుడు గమనించి అప్‌డేట్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ లిజా రాజశేఖర్, సీటీవీఎస్ హెచ్ఓడీ డాక్టర్ అమరేష్ రావుతోపాటు 60 మంది ఎంసీహెచ్, 30 మంది ఎంఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ సాయి సూర్య కాలనీలో.. విద్యుత్ దీపాలకు మరమ్మతు



విద్యుత్ దీపాలకు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

మచ్చబొల్లారం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): 'పగలూ విద్యుత్ వెలుగులు' శీర్షికతో శనివారం ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురించిన వార్త కు స్పందించిన అధికారులు వెంటనే సిబ్బందితో విద్యుత్ దీపాలు మరమ్మతు చేశారు. అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్ శ్రీసాయి సూర్య కాలనీ నుంచి ఐస్ ఫ్యాక్ట రీ వెళ్లే దారిలో రోడ్డు పొడవునా విద్యుత్ దీపాలు గత నెల రోజుల నుంచి 24 గంటలు వెలుగుతున్నాయని శనివారం వార్త ప్రచురించిన విషయం తెలిసిందే. వార్తకు వెంటనే స్పందించిన అల్వాల్ జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ డీఈ రఘుపతిరెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేసి మరమ్మతు చేయించారు. వీధి దీపాలకు ఏర్పరిచే టైమర్‌లు ఒక్కోసారి చెడిపోతుంటాయని, మా దృష్టికి రాగానే వెంటనే టైమర్‌లను మార్చడం జరుగుతుందని అన్నారు. ఇంకోసారి ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఉండేందుకు సిబ్బందిని అప్రమత్తం చేస్తామని డీఈ రఘుపతిరెడ్డి తెలిపారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364